కర్నూలు | నంద్యాల
వార్త
25 ఫిబ్రవరి 2026 బుధవారం పేజీలు 4

# కూటమి ప్రభుత్వంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అధిక ప్రాధాన్యం

: మంత్రి టీజీ భరత్

**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
కూటమి ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జి. భరత్ తెలిపారు. అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా ఆయన మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని అభివృద్ధి చేయకుండా అవినీతి దిశగా నడిపిందని మంత్రి విమర్శించారు. అప్పట్లో ఏర్పాటు చేసిన అనేక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఇప్పటికీ ప్రారంభం కాలేదన్నారు. పులివెందులలో రూ.3.9 కోట్లతో ఏర్పాటు చేసిన అరటి ప్రాసెసింగ్ యూనిట్ కూడా ప్రారంభం కాకుండా నిలిచిపోయిందని పేర్కొన్నారు. వాటిని ఎలా ఉపయోగంలోకి తీసుకురావాలన్నదానిపై ప్రభుత్వం



పరిశీలన చేస్తోందని, కోట్ల రూపాయలు వృథా కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 2024-2029 ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ ఎంతో ప్రయోజనకరంగా ఉందని మంత్రి తెలిపారు. ఈ పాలసీ కింద క్యాపిటల్ సబ్సిడీ, విద్యుత్ వ్యయ రీయింబర్స్‌మెంట్, నైపుణ్యాభివృద్ధి సబ్సిడీ, స్టాంప్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్ వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాల వారీగా ఏ రకమైన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అనుకూలంగా ఉంటాయన్నదానిపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ పరిధిలో 200 ఎకరాల్లో రెండు మల్టీ ప్రాడక్ట్ ఫుడ్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ ప్రాంతంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.

# వైభవంగా.. రాఘవ రాయుని.. జన్మదిన వేడుకలు..!





**మంత్రాలయం వార్త, 24**
పవిత్ర పుణ్యక్షేత్రం మంత్రాలయం తిరుమల తర్వాత రెండో స్థానంలో నిలిచిన మంత్రాలయం, మంగళవారం, వైభవంగా శ్రీ రాఘవ రాయని జన్మదిన వేడుకలు జరిగాయి, ఉదయం నుండి శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి పంచామృత అభిషేకం, తులసి అర్చన, అష్టోదకం, సుప్రభాత సేవలతో మొదలై వివిధ ప్రత్యేక పూజ కార్యక్రమాలు స్వామి వారి మూల బృందావనానికి శ్రీ మఠం పీఠాధిపతులు వేద పండితులు స్వామి వారి మూల బృందావనాన్ని అభిషేకించి వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద మంత్రాలు నడుమ స్వామివారి మూల విగ్రహాన్ని నవరత్న స్వర్ణ రథోత్సవంలో నుంచి ఆలయ ప్రాంగణంలో అశేష భక్తుల నడుమ ఊరేగించారు. అలాగే టీటీడీ వారి తెచ్చిన పట్టు వస్త్రాలతో స్వామివారికి సమర్పించి శ్రీ మఠం పీఠాధిపతులు వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన భక్తులకు శ్రీ మఠం పీఠాధిపతులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా చర్యలు చేపట్టారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం ప్రస్తుత సముదాయాలు ఏర్పాటు చేయడంలో ఏ విధమైన నిర్లక్ష్యం వహించరాదని శ్రీ మఠం అధికారులను ఆదేశించారు. అలాగే స్వామివారి స్వర్ణ రథోత్సవం నవరత్న స్వర్ణ రథోత్సవం, గజవాహన ఉత్సవం పల్లకి ఉత్సవం ఊంజల, వివిధ ప్రత్యేక పూజ కార్యక్రమాలు శ్రీ మూలరాములకు వివిధ ప్రత్యేక పూజ కార్యక్రమాలు అశేష భక్తులను శ్రీ మఠం పీఠాధిపతులు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ శుభదేంద్ర తీర్థులు ఫల మంత్రాక్షతలిచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్ శ్రీనివాస చార్, వెంకట్ జోషి, ఐపీ నరసింహామూర్తి, శ్రీపతి, వ్యాసరాజస్వామి, అనంత స్వామి తంబి స్వామి, వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కొణిదేల.. గ్రామంలో విషాదం..!

- మట్టిమిద్దె కూలి.. మహిళా మృతి
- ఇద్దరికి తీవ్ర గాయాలు





నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది మట్టి మీద కూలి.. మహిళా మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయా లయ్యాయి..

**నందికొట్కూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో మట్టిమిద్దె కూలి గ్రంధి లక్ష్మిదేవి(75) అనే వృద్దురాలు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. గురువారం గ్రంధి లక్ష్మిదేవి జమాల్‌బాష ఇంటిలో జొన్నలు ఆడించే పిండి పట్టించుకునేందుకు వెళ్ళగా హాఠాఆత్తుగా మట్టిమిద్దె పైభాగం ఒక్కసారిగా కూలి పోవడంతో వృద్దురాలు మట్టికింద ఇరుక్కొని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అదే సమయంలో జొన్నలు పట్టించుకునేందుకు వచ్చిన కురువ సాలమ్మపై మట్టి మిద్దె పడడంతో ఆమెకరు తీవ్రగాయాలు కాగా చేయి విరిగినట్లు ఉండడడంతో ఆమె చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ఈ వచ్చే నెల 1వ 2 తేదీలలో జరిగే జాతరకు ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ఇలాంటి సంఘటన జరగడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కర్నూలు బెంగళూరు బైపాస్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..!

-అమ్మాయి అక్కడికక్కడే మృతి
- యువకుడు ఆసుపత్రిలో మృతి






**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
కర్నూలు నగర పరిధిలోని బెంగళూరు బైపాస్ రోడ్డుపై మంగళవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో యువతి అక్కడికక్కడే మృతి చెందగా, యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. మృతురాలు భైరవి (28) స్థానిక అశోక ఇంజనీరింగ్ కాలేజీలో ఫ్యాకల్టీగా పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, సాయంత్రం 7 గంటల తర్వాత తన విద్యార్థులతో కలిసి బయటకు వెళ్లిన భైరవి టీ తాగి తిరిగి రోడ్డును దాటుతున్న సమయంలో డోన్ వైపు నుంచి అతి వేగంగా వచ్చిన బైక్ ఆమెను ఢీకొట్టింది. బలమైన ఢీకొట్టడంతో భైరవి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు విద్యార్థులు చెబుతున్నారు. బైక్ నడిపిన అరవింద్ (23) తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు సమాచారం. అరవింద్ తండ్రి ఆటో డ్రైవర్ రామయ్య కుమారుడు. అతను డోన్ నుంచి కర్నూలు వైపు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉంది. భైరవి తండ్రి ఇంతకుముందే మరణించగా, తల్లి ధనలక్ష్మితో కలిసి లక్ష్మీనగర్‌లో నివసిస్తోందని తెలిసింది. ఆమె కాలేజీ హాస్టల్‌లోనే ఉండి విధులు నిర్వర్తిస్తుండేదని సహచరులు తెలిపారు. అరవింద్ ఒక కాలేజీలో చదువుతున్నట్లు సమాచారం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద సంఘటనతో రెండు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జిందాల్ సమీపంలో.. ఎదురెదురుగా.. రెండు లారీలు ఢీ..

– డ్రైవర్‌కి గాయాలు



**గడివేముల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;**
మండలంలోని బిలకలగూడూరు గ్రామ సమీపంలోని జిందాల్ బాలాజీ ఆలయ సమీపంలో మంగళవారంనాడు రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పాములపాడు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ వెంకటేశ్వర్లకు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. లారీ డ్రైవర్ వెంకటేశ్వర్లు లారీలో ఇరుక్కు పోవడంతో జేసీబీ సాయంతో ముందు భాగంలో పక్కకు నెట్టి డ్రైవర్‌ను సుర క్షతంగా బయటకు తీసి చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## బడ్జెట్లో రైతుకు.. దక్కని..ఊతం..!



తగ్గిన వ్యవసాయ కేటాయింపు..

**ఆదోని విద్య, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**
ప్రజా ప్రభుత్వాలు ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి ఆర్థికసంవత్సరం ఘనంగా బడ్జెట్లో ప్రవేశపెట్టి అధికారపక్షం మీసాలు మెల్లగా చేయడం ప్రతిపక్షం పెదవి విరవడం సర్వసాధారణమైంది అంకెలదారీడలతో బడుగు రైతు జీవితాలు ఈసారైనా బాగుపడేనా అని సర్వత్ర వ్యాఖ్యలు వినబడుతున్నాయి ఉద్యోగ కార్మిక విద్యార్థి వర్గాలు మాత్రం సంఘటితంగా పోరాడి తమ న్యాయమైన డిమాండ్లను కొంతవరకు నెరవేర్చుకుంటున్నాయి అన్నదాత మాత్రం అసంఘటిత రంగంలో ఉంటూ పాలకుల దయాదర్శనాలపై ఆధారపడుతూన్న పరిస్థితి నెలకొంది ఉద్యోగ వేతనాలు సంక్షేమ పథకాలు విద్య తదితర రంగాలకు కచ్చితంగా కొంతలో కొంతైనా బడ్జెట్లో కేటాయించిన నిధులను తప్పనిసరి పరిస్థితిలో కేటాయించవలసి వస్తుంది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే రంగాల్లో మొదటి స్థానంలో ఉన్న వ్యవసాయ రంగం పట్ల బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉండడమే కాక అరకొర నిధులతో పాలకులు సరిపెట్టుకుంటున్నారు అసంఘటిత రంగంలో ఉన్న రైతులు బడ్జెట్లో తమకు కేటాయించిన నిధులను పూర్తిగా విడుదల చేయించుకోలేని పరిస్థితుల్లో రైతు ఉన్నాడు స్వర్ణోత్సవాల వేళ కూడా రైతు బడ్జెట్లో కేటాయించిన నిధులను విడుదల చేయాలని గట్టిగా డిమాండ్ చేసిన దాకాలలో కనబడడం లేదు వర్షం కోసం ఆకాశము వైపు పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యక్తుల వైపు మంచి విత్తనాలు మందుల కోసం కంపెనీల వైపు గిట్టుబాటు ధరలు కోసం మార్కెటింగ్ వైపు దీనంగా చూడడం తప్ప గత్యంతరం లేని పరిస్థితి నెలకొంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 3.32.205 లక్షల కోట్లు గాక ఇందులో రెవెన్యూ వ్యయము 2. 5 6. 143 లక్షల కోట్లు మూలధనం వ్యయం 53 వేల 915 కోట్లు గాక రెవెన్యూ లోటు 22. 0 02 కోట్లు ద్రవ్యలోటు 75,868 కోట్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు వ్యవసాయానికి 53 వేల కోట్లకు బడ్జెట్ను ప్రైవేటు పెట్టి అందులో వ్యవసాయ రంగానికి ముఖ్యంగా మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు 9 వేల తొమ్మిది వందల తొంబై కోట్లు ధరల స్థిరీకరణ నిధుల కింద 500 కోట్లు క్రాప్ ఇన్సూరెన్స్ కు 250 కోట్లు కేటాయించింది ఇందులో ఏమాత్రం మెలిక పెట్టకుండా కేటాయించిన విడుదల చేస్తే కొంతవరకైనా రైతుకు ప్రయోజనం ఉంటుంది కర్నూల్ జిల్లా వ్యాప్తంగా లచ్చలాద ఎకరాల సాగుభూమి ఉన్న అనుకున్నంత దిగుబడి రాక అన్నదాత కుదేలవుతున్నాడు దాదాపు 80 శాతం భూమి కేవలం వర్షఆధారంగా పంటలు పండిస్తూ అతిరుష్టి అనావృష్టి కారణంగా ప్రతి ఏడు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాడు మరో 18 శాతం కేసీ కెనాల్ తుంగభద్ర ప్రాజెక్టు కింద సాగునీరు అందుతుంది మిగిలిన రెండు శాతం బోర్లు బావులు చిన్నచిన్న నీటి వనరులతో వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు వెలుగోడు హంద్రీనీవా గాలేరు నగరి లాంటి ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తయితాయో తెలియని పరిస్థితి దాదాపు 9 990 వేలకోట్లు...

• వివరాలు 2లో

## జగమంతా.. కల్తీ మయం..!

**కల్తీ కల్తీ కల్తీ జగమంతా కల్తీ మయం. ఎక్కడ చూసిన కల్తీ లేని వస్తువు లేదంటే అతిశయోక్తికాదు. మనిషి జీవనప్రమాణం నానాటికి కూచించుకపోతుంది. కల్తీని అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెట్టినట్లు వ్యవహారిస్తున్నారు. పాలు ఇతరత్ర నిత్య అవసరాలన్నీ కల్తీమయమే. ఈ కల్తీ భూతం నగరాలు, పట్టణాలు దాటుకుంటూ పల్లె సీమలకు పాకింది.**



**కర్నూలు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి :**
అన్నం - పరబ్రహ్మ స్వరూపం ఆహారం కేవలం ఆకలి తీర్చే ముద్ద కాదు. అది మన కణాలను నిర్మించే శక్తి మన ఆలోచనలను ప్రభావితం చేసే ఇంధనం. కానీ నేడు పవిత్రమైన ఆహారం వ్యాపార వస్తువుగా మారిపోయింది. లాభాల కోసం మన ప్రాణాల విలువ తగ్గిపోయింది. మన వంటింట్లోనే నిశ్శబ్ద యుద్ధం జరుగుతోంది. మన పళ్లెంలోనే జీవ రసాయన దాడి జరుగుతోంది. ఇది మన ఆరోగ్యం, మన పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన విషయం. పాలు కాదు - సింథటిక్ ద్రావణం సగానికి పైగా పాలు ఫ్యాక్టరీల్లో తయారవుతున్నవి. ప్రోటీన్ పెంచేందుకు యూరియా కలుపుతున్నారు. చిక్కదనం కోసం డిటర్జెంట్ వాడుతున్నారు. 71 పాల నమూనాల్లో యూరియా గుర్తింపు ఇవి కిడ్నీలు, పేగులు తీవ్రంగా దెబ్బతీస్తాయి. కూరగాయలు - రసాయనాల రంగుల లోకం పచ్చదనం వెనుక మలాకైట్ గ్రీన్ అనే విష డై వేగంగా పెరగడానికి ఆక్సిటోసిన్ హార్మోన్ ఇంజెక్షన్లు పిల్లల్లో హార్మోన్ల అసమతుల్యత చిన్న వయసులో ఎదగటం, వంధ్యత్వం పెరుగుదల మనం తింటున్నది కూరగాయలు కాదు - రసాయన వ్యర్థాలు మసాలాల్లో చెక్క పొడి - నూనెల్లో యంత్రాల ఆయిల్ కారంలో చెక్క పొడి కలుపుతున్నారు. పసుపులో మెటానిల్ ఎల్లో (క్యాన్సర్ కారకం), వంట నూనెల్లో మినరల్ ఆయిల్..

• వివరాలు 2లో

## అక్రమంగా ఎర్ర మట్టి త్రవ్వకాలు.. పట్టించుకోని మైనింగ్ అధికారులు

: ఒక టిప్పర్‌కు 6000

**బనగానపల్లె ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**
మండల పరిధిలో యాగంటిపల్లె పరిసరాల్లో ఉన్న ఎర్రమట్టిని కొందరు అక్రమార్కులు ఎటువంటి లీజ్ లు లేకుండా అక్రమంగా తరలిస్తు ఖనిజ దోపిడీ చేస్తున్నారు. ప్రతిరోజు జెసిబి లు పెట్టి టిప్పర్లతో పెద్ద ఎత్తున ఎర్రమట్టిని తరలించడం జరుగుతుంది ఒక్కొక్క టిప్పర్ కు 6000 నుంచి 8000 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం బనగానపల్లె కోవెలకుంట్ల చుట్టుప్రక్కల ప్రాంతాలకు ఇళ్ల నిర్మాణాలకు రియల్ వెంచర్ల రోడ్డు సదునుకు ఈ ఎర్ర మట్టిని తరలిస్తున్నారు. దీని పై మైనింగ్



అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం పలు విమర్శలకు తావిస్తున్నది. కొంతమంది అక్రమార్కులు ఈ మట్టి మాఫియా పై కన్నేసి టిప్పర్ల ద్వారా వాటిని తరలించకపోతున్నారు. ఇందుకు సంబంధించి మాఫియాదారులకు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు గాని లీజులు గాని ప్రభుత్వం మంజూరు చేయలేదు. పట్ట పగలే ఈ మట్టిని మాఫియాదారులు దోచుకుపోతున్నప్పటికీ ఏ ప్రభుత్వ అధికారి గాని ప్రభుత్వం గానీ వాటిని ఆపకపోవడం విడ్డూరమని ప్రజా సంపదను ఈ విధంగా లూటీ చేస్తున్న నాయకులు పట్టించుకోకపోవడం విడ్డూరమని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు ఈ మాఫియా ను అరికట్టకపోతే బనగానపల్లె ప్రాంతంలో సహజ సంపద ఏది నిలబడదని వారు అంటున్నారు.



## తల్లి త్యాగం - కుమారుడికి మూత్రపిండ మార్పిడి



**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
కర్నూలులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఆరో మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. డెబ్బై సంవత్సరాల వయస్సు గల తల్లి ఖాదర్ బీ, తన కుమారుడు మహబూబ్ బాషా ప్రాణాలను కాపాడేందుకు మూత్రపిండాన్ని దానం చేయడం హృదయాన్ని కదిలించే ఘటనగా నిలిచింది. వయస్సు అడ్డంకి కాదని, ఆరోగ్యం అనుకూలంగా ఉంటే అవయవ దానం సాధ్యమని ఈ సంఘటన స్పష్టం చేసింది. మూత్రపిండ వైఫల్యంతో బాధపడుతున్న మహబూబ్ బాషాకు మార్పిడి అవసరమవడంతో వైద్యులు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్స చేపట్టారు. అనుభవజ్ఞులైన వైద్యుల బృందం సమన్వయంతో ఈ క్లిష్టమైన చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్రచికిత్స సమయంలో మరియు అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం స్థిరంగా ఉండగా, పరీక్షల ఫలితాలు సాధారణ స్థాయికి చేరుకున్నాయి. పూర్తిగా కోలుకున్న తర్వాత రోగిని ఇంటికి పంపించారు. ఈ మొత్తం చికిత్స ప్రభుత్వ ఆరోగ్య పథకం కింద ఉచితంగా నిర్వహించగా, తల్లి చేసిన త్యాగం అవయవ దానంపై సమాజానికి అవగాహన కల్పించే ఉదాహరణగా నిలిచింది.

## ఉరుకుంద దేవస్థానం డైరెక్టర్‌గా.. జిలకర సావిత్రి

: హర్షం వ్యక్తం చేసిన జనసేన నాయకులు

**పెద్దకడబూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**



మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలంలో వెలిసిన శ్రీ ఉరుకుంద ఈరన్న దేవస్థానం డైరెక్టర్ గా పెద్దకడబూరు గ్రామానికి చెందిన జిలకర సావిత్రి నియమితులయ్యారు ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు మంగళవారం ప్రభుత్వం విడుదల చేసింది పెద్దకడబూరు జనసేన మండల అధ్యక్షుడు జిలకర గణేష్ తల్లి సావిత్రి నటి డైరెక్టర్గా ఎన్నుకోవడం పట్ల జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు తమపై నమ్మకం ఉంచి ఉరుకుంద దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నుకున్నందుకు సీఎం చంద్రబాబు నాయుడు కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డికి జనసేన నాయకులు గణేష్ , డైరెక్టర్ జిలకర సావిత్రి కృతజ్ఞతలు తెలిపారు దేవస్థానం అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామన్నారు

# జగమంతా.. కల్తీ మయం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇవి నాడీ వ్యవస్థ, గుండె, కాలేయాన్ని దెబ్బతీస్తాయి. యువతలో కూడా హార్ట్ అటాక్ లు పెరుగుతున్నాయి. పనీర్, ఐస్‌క్రీమ్ – నిశ్శబ్ద హంతకులు పనీర్‌లో కాస్టిక్ సోడా ఐస్‌క్రీమ్‌లో డిటర్జెంట్ ఇవి జీర్ణాశయం, కాలేయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. నెమ్మదిగా క్యాన్సర్, ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు దారి తీస్తాయి. శాస్త్రీయంగా ప్రమాదం కాలేయంపై తీవ్ర ఒత్తిడి విష పదార్థాలు రక్తంలో కలవడం డీఎన్ ఎ మార్పులు రాబోయే తరాల జన్యువులకూ ప్రమాదం. ఇది నిజంగా బయోలాజికల్ వార్ ఫేర్ పాలకులు – వ్యవస్థ బాధ్యత ఫుడ్ సేఫ్టీ తనిఖీలు సరిపోవుప్రతి ఊరిలో పరీక్షా కేంద్రాలు అవసరం కల్తీదారులకు కఠిన శిక్షలు నిషేధిత పెస్టిసైడ్స్‌పై సంపూర్ణ నిషేధం మనం చేయాల్సింది. ప్యాకెట్ వెనుక ఉన్న చిన్న అక్షరాలు చదవాలి రసాయనాల పేర్లను గమనించాలి. ఆర్గానిక్ ఆహారానికి ప్రాధాన్యం ఖరీదైన ఫోన్ల కంటే నాణ్యమైన ఆహారంపై పెట్టుబడి వంటింటిని మళ్లీ ఔషధశాలగా మార్చాలి.

**ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ విధులు :** ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రజారోగ్యాన్ని రక్షించడంలో మరియు ఆహార నాణ్యతను పర్యవేక్షించడంలో కీలక పాత్ర పోషిస్తారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చట్టం ప్రకారం ప్రధానంగా ఆహార తయారీ కేంద్రాలు, హోటళ్లు, రెస్టారెంట్లు మరియు విక్రయశాలలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి . అక్కడ పరిశుభ్రత మరియు పారిశుధ్య ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో తనిఖీ చేయడం వీరి ప్రాథమిక విధి. అనుమానాస్పద ఆహార పదార్థాలు లేదా సాధారణ నాణ్యత పరీక్షల కోసం ఆహార నమూనాలను సేకరించి, వాటిని విశ్లేషణ కోసం ప్రభుత్వ ల్యాబొరేటరీలకు పంపించాలి. ఆహార వ్యాపార నిర్వాహకులు సరైన లైసెన్స్ కలిగి ఉన్నారా లేదా అని తనిఖీ చేయాలి . ఆహార కల్తీ జరిగినట్లు లేదా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే, సదరు వ్యాపారాలపై కేసులు నమోదు చేయడం, జరిమానాలు విధించడం లేదా వ్యాపారాన్ని మూసివేయించడం వంటి చర్యలు తీసుకోవాలి . వినియోగదారుల నుంచి వచ్చే ఆహార నాణ్యత సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలి. ఆహార విక్రేతలకు మరియు హ్యాండ్లర్లకు సురక్షితమైన ఆహార పద్ధతులు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలి . ఏదైనా ఆహార పదార్థం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు ఉందని భావిస్తే, దాని అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేసే అధికారం వీరికి ఉంటుంది. తనిఖీ సమయంలో అవసరమైన రికార్డులను, డాక్యుమెంట్లను తనిఖీ చేసే మరియు స్వాధీనం చేసుకునే హక్కు ఉంటుంది. వీరు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల కింద గెజిటెడ్ హోదాలో పని చేస్తారు. ఆహార భద్రతలో ఏదైనా సమస్య తలెత్తితే సంబంధిత ప్రాంత ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చు

**సుప్రీంకోర్టు ఆదేశాలు :** సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎలాంటి తనికీలు చేయకుండా నిద్ర మత్తులో జోగుతున్నాయని విమర్శలు ఉన్నాయి .. ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశాలు ఇలా ఉన్నాయి ప్యాకేజ్డ్ ఫుడ్కు సంబంధించి ఖిఎస్ అండ్ అవర్ హెల్త్ సొసైటీఖి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్ల ధర్మాసనం ఈమేరకు ఆదేశాలు ఇచ్చింది. ప్యాక్ చేసిన ఆహార పదార్థాల్లో చక్కెర, ఉప్పు, కొవ్వు పదార్థాలు ఎంతమేర ఉన్నాయో తెలిపే ఖిముందు వైపు హెచ్చరిక లేబుళ్ల విషయంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ దాఖలు చేసిన అఫిడవిట్ పై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్యాకెట్లపై స్పష్టమైన హెచ్చరికలు పేర్కొంది. పిటిషనర్ తరపు న్యాయవాదివాదిస్తూ.. ప్యాకెట్లపై చక్కెర, సోడియం, కొవ్వుల మోతాదు గురించి బోల్డ్ అక్షరాలతో హెచ్చరికలు ఉంటేనే ప్రజలు అప్రమత్తం అవుతారని కోర్టుకు తెలిపారు. ఈ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం. కేవలం చర్చలు, సమావేశాలతో కాలక్షేపం చేయొద్దని ఎఫ్ఎ ఎస్ఏఐకి సూచించింది. ఇకపై ప్యాకేజ్డ్ ఆహా రంపై హెచ్చరిక ముద్ర తప్పనిసరిగా ఉండాల్సిందేని భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ను ఆదేశించింది ఈ అంశానికి సంబంధించి 4వారాల్లో సమగ్ర నివేదికతో రావాలని ఆదేశించింది.

**కల్తీ పాల మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు:** సీఎం రాజమండ్రి కల్తీ పాల ఘటన బాధాకరమని సీఎం చంద్రబాబు అన్నారు. నలుగురు చనిపోయారని, ఇద్దరు వెంటిలేటర్‌పై ఉన్నారని చెప్పారు. 8 మందికి చికిత్స కొనసాగుతోందన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. పాల వ్యాపారి గణేశ్వరరావును అరెస్ట్ చేశామని, బాధ్యులను వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపామన్నారు.

## పెరవలి శ్రీ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు



**మద్దికెర, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;** మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వెలిసిన శ్రీ రంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు, ఈఓ వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7వ తేదీన స్వామివారి కళ్యాణం ఉంటుందన్నారు. నూతన వస్త్రాలు కళ్యాణ మంటపానికి, రథానికి, పాన్పు సేవకు పుష్పాలంకరణ కీ.శే. పారా రామన్న కుమారులు పారా రామచంద్రప్రసాద్, పారా విశ్వనాథ్, మనువడు పారా జయవర్ధన్ సమర్పిస్తారన్నారు. అదేరోజు సాయంత్రం మహా రథోత్సవం నిర్వహిస్తామని తెలిపారు.

## భక్తుల ఆరాధ్య దైవం శ్రీ ముత్యాలమ్మవ్వ..

– శ్రీ ముత్యాలమ్మకు విశేష పూజలు చేపట్టిన భక్తులు – ఆలయంలో అన్నదానం ఏర్పాటు



**మద్దికెర, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;** గుంతకల్ జి.కొట్టాల గ్రామంలో వెలిసిన శ్రీ ముత్యాలమ్మవ్వకు మంగళవారం వారపు పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కోరికలు నెరవేరిన వారు బోనాలలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయ నిర్వామకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి మాట్లాడుతూ ఆది, మంగళ, శుక్రవారాల్లో ముత్యాలమ్మవ్వ వారికి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. కోరికలు నెరవేరిన భక్తులు ఆలయం వద్ద అమ్మవారికి బోనాలతో ప్రసాదం సమర్పిస్తారని, ఒడిబియ్యంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని చెప్పారు. భక్తుల ఆరాధ్య దైవంగా, పిలిస్తే పలికే తల్లిగా శ్రీ ముత్యాలమ్మవ్వ వెలుగొందుతున్నారని తెలిపారు.

## బడ్జెట్లో రైతుకు.. దక్కని..ఊతం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వ్యవసాయ మంత్రి బడ్జెట్ లో కేటాయిస్తున్నట్లు తెలిపిన ఇప్పటికే పునాదులకే పరిమితమైన హంద్రీ నీవా ప్రాజెక్టు దాదాపు పూర్తికావచ్చిన గురు రాఘవేంద్ర ప్రాజెక్టు కు మరిన్ని నిధులు కేటాయించి పూర్తి చేయాలని ఈ ప్రాంత రైతులు కోరుచున్నాడు హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి అయితే ఆలూరు పత్తికొండ నియోజకవర్గం సాగునీరు అందుతుంది అలాగే గురు రాఘవేంద్ర ప్రాజెక్టు ద్వారా దాదాపు లక్షల 50 వేల ఎకరాలకు ఆదోని ఎమ్మిగనూరు ప్రాంతాల రైతులకు సాగునీరు అందుతుంది కానీ ప్రతి బడ్జెట్లో అరా కొర నిధులతో ఆ ప్రాజెక్టుల పరిధిలోని ఉద్యోగుల జీతభత్యాలకి ప్రభుత్వం కేటాయించిన నిధులు సరిపోడంతో ప్రాజెక్టుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉంది హంద్రీనీవా సుజల స్రవంతి గురు రాఘవేంద్ర లాంటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసి కరువు సీమ కర్నూలు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘాలు బలంగా డిమాండ్ చేస్తున్నాయి జిల్లా సరిహద్దుల్లోనే ప్రవహించే తుంగభద్ర కృష్ణా నదిలో నీరు పుష్కలంగా ఉన్న వాటిని వినియోగించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చిన్నచిన్న మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా నీటిని తోడి మెట్ట ప్రాంతాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అంటున్నారు బంగారం పండే భూములున్న కష్టపడే రైతులను సరైన వసతులు కల్పనలు ప్రభుత్వాలు ప్రతిసారి విఫలమవుతున్నాయని వారు పెదవి విరుస్తున్నారు అలాగే పండించిన పంటకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో కూడా ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ప్రతి సంవత్సరము తుపాను కారణంగా అతివృష్టి అనావృష్టి కారణంగా నష్టపోయే రైతులకు పంటల బీమా సౌకర్యం కల్పించాలని కేవలం బడ్జెట్లో 2 250 కోట్లు అన్ని రకాల పంటలకు బీమాకు సరిపోవని మరిన్ని పంటలకు భీమ వర్తింపజేయాలంటే అధిక మొత్తంలో పంటల బీమా సౌకర్యం కొరకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అంటున్నారు అలాగే ధరల స్థిరీకరణ నిధి కింద కేవలం 500 కోట్లు కేటాయించడం సూచనీయమని అవి ఏ మూలకు సరిపోవని రైతు సంఘాలు అంటున్నాయి వాణిజ్య పంటలైన పత్తి మిరప రైతులు ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాలను బారిన పడి తీవ్రంగా నష్టపోతున్నారని దీని అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైంది నకిలీ విత్తనాలు నిల్వలు మరియు ఏక్కడి నుండి వస్తున్నాయో అధికారులకు స్పష్టంగా తెలిసిన కూతురు మంత్రంగా పట్టణాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి చేతులు దులుపుకుంటున్నారు వారికి నకిలీ విత్తనాల తయారీదారుల నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి పెద్ద పెద్ద కంపెనీల లేబుళ్ల సంచుల లో ఈ నకిలీ విత్తనాలను ఉంచి అమాయక గ్రామీణ రైతాంగాన్ని వ్యాపారులు ప్రతి సంవత్సరం మోసం చేస్తూనే ఉన్నారు రైతులకు కావలసిన మోలిక సదుపాయాలైన సాగునీరు నాణ్యమైన విత్తనాలు ఎరువులు మరియు మార్కెట్ సౌకర్యాలు స్థిరమైన ధరలు కల్పిస్తే రైతు ఎలాంటి తాయిలాలకు ఆశపడడం అది జగమెరిగిన సత్యం.

## 26న తలనీలాల బహిరంగ వేలం

**గడివేముల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ మూలపెద్దమ్మ దేవస్థానంలో 2026 ఉగాది బ్రహ్మోత్సవాల సందర్భంగా తలనీలాలు పోగు చేసుకునే హక్కుకై బహిరంగ వేలం పాటలు ఈనెల 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి టి.హనుమంతరావు, ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు దేశం రమణారెడ్డిలు మంగళవారం తెలిపారు. 20-03-2026 నుంచి 19-04-2026 వరకు ఒక నెల రోజులపాటు ఈ తలనీలాల హక్కు వేలం పాట దక్కించుకున్న వారికి ఉంటుందని, ఈ విషయాన్ని గమనించాలన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు దేవస్థాన నియమ, నిబంధనలకు లోబడి నడుచుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక ఆలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## గడివేముల ఏపీఓ వెంకటరమణపై దాడి

**గడివేముల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని ఉపాధి కార్యాలయం నందు మంగళవారంనాడు ఏపీఓ వెంకటరమణపై దాడి చేశారు. ఉపాధి సిబ్బంది తెలిపిన సమాచారం మేరకు... బుధవారంనాడు జరగబోయే ఉపాధి సమావేశంలో ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఒక సిబ్బందిని రికార్డు విషయంలో ఏపీఓ అడుగగా ఉపాధి హామీ పథకంలో పనిచేసే సిబ్బంది సరైన సమాధానం చెప్పకపోవడంతో ఏపీఓ సిబ్బందిని గట్టిగా నిలదీయడంతో ఏపీఓ వెంకటరమణకు సిబ్బందికి వాదోపవాదాలు ఎక్కువ కావడంతో ఉపాధి హామీ పథకం ఉద్యోగ సిబ్బంది తమ తోటి బంధువులకు సమాచారం అందించడంతో ఆ ఉపాధి ఉద్యోగి బంధువులు ఉపాధి కార్యాలయం వద్దకు వచ్చి ఏపీఓపై దాడి చేయడంతో, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలం వద్దకు వెళ్లారు. ఈ సంఘటనపై ఎవరు ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదని పోలీసులు తెలిపారు.

## మదీనా కాలనీలో అతా రసూల్ మసీదు సీసీ రోడ్డు కు భూమి పూజ

: పట్టణంలో పది లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం : శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో అభివృద్ధి : ఫస్ట్ క్లాస్ కాంట్రాక్టర్ వెన్న శ్రీధర్ రెడ్డి : ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎం. ఏ.రషీద్



**ఆత్మకూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో పట్టణంలోని ,6వ వార్డు పరిధిలోని మదీనా కాలనీలో అతా రసూల్ మసీదుకు నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం భూమి పూజ చేయడం జరిగిందని ఆత్మకూరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎం.ఏ. రషీద్, కాంట్రాక్టర్ వెన్న శ్రీధర్ రెడ్డి,లు తెలిపారు ముందుగా మత పెద్దలు అందరు కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎం. ఎ. రషీద్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు కావలసిన మోలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని అన్నారు ప్రార్థన మందిరాలు ఆలయాలు మసీదుల అభివృద్ధి కోసం ముందుంటామని కొనియాడారు 10 లక్షలతో చేపడుతున్న నూతన సీసీ రోడ్డు పనులు మైనార్టీ సోదరులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు పవిత్రమైన రంజాన్ మాసంలో మసీదుల అభివృద్ధి కోసం మైనార్టీ సోదరులకు సీసీ రోడ్ల పనులు చేపట్టడం హర్షించదగ్గ విషయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఏఈ షాహిర్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఆరో వార్డు కౌన్సిలర్ నూర్ మహమ్మద్ మత పెద్దలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## 28 నుంచి శ్రీశ్రీశ్రీ దిగంబర దివానే మూగితాత ఉరుసు ఉత్సవాలు



**దేవనకొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలో ఈనెల 28వ తేదీ నుంచి శ్రీశ్రీశ్రీ దిగంబర దివానే మూగితాత 41వ ఉరుసు వేడుకలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు మంగళవారం తెలిపారు. 28న గంధం, మార్చి 1న ఉరుసు, 2న జియారత్ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఉరుసు ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు నీటి వసతి, తదితర సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా..

– దేవర సందర్భంగా ఏర్పాటు



**మంత్రాలయం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;** మండల పరిధిలోని 53–బసాపురం గ్రామంలో గ్రామ దేవర ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు తాగునీటి సరఫరా చేశారు. వైసీపీ మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి ఈ నీటి సరఫరాను ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రతి కాలనీ, వీధులకు ప్రత్యేక ట్యాంకర్‌లతో నీటిని అందించారు. ప్రజలకు ఉచితంగా తాగునీటిని ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో దేవర ఉత్సవాలను జరుపుకోవాలని భీంరెడ్డి కోరారు.

## విద్యార్థులకు చదువుతోనే అభివృద్ధి సాధ్యం

– జడ్జి సుభాష్



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;** విద్యార్థులకు చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని ఆదోని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుభాష్ పేర్కొన్నారు. ఆదోని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని శంకర్‌నగర్‌లోని విద్యశ్రీ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల విద్యకు సంబంధించి అనేక కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి, లోక్ అదాలత్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లోకేష్‌కుమార్, పూజారి ఈరన్న, పాఠశాల కరస్పాండెంట్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ, ఆయాలకు నెలకు రూ.20 వేలు వేతనం చెల్లించాలి

– రెండో రోజూ కొనసాగిన అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;** అంగన్‌వాడీ, ఆయాలకు నెలకు రూ.20 వేలు వేతనం పెంచాలని ప్రాజెక్టు కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక దీక్షలు మంగళవారానికి రెండో రోజుకు చేరుకున్నాయి. అంగన్‌వాడీల ఆయాలు సామూహిక దీక్షలు ఆయాలు అపర్ణ, వినోదమ్మ అధ్యక్షతన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి తిప్పన్న, మండలాధ్యక్షులు జె.రామాంజనేయులు, ఉపాధ్యక్షులు డి.లక్ష్మన్న, ప్రాజెక్టు అధ్యక్షురాలు వరలక్ష్మి, సోమక్క పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌ను ప్రవేశపెట్టి ఇప్పటికే 50 సంవత్సరాలు పూర్తి అవుతున్నా అంగన్‌వాడీ సంస్థలో పనిచేస్తున్న ఆయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేతనాలు పెంచకుండా చాకిరి చేయించుకుంటున్నాయన్నారు. 2026–27 ఐసీడీఎస్‌కు నిధులు తగ్గించిందని, బడ్జెట్ పెంచాలని, బడ్జెట్ పెరుగుదల ఉన్న గతం కంటే ఇప్పుడు తగ్గించడం వల్ల ఐసీడీఎస్‌కు అన్యాయం జరిగిందని, అంగన్‌వాడీ ఆయాలకు నెలకు కనీస వేతనం ప్రకారం రూ.26 వేలు అందించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయాలు, నాయకురాళ్లల ఆంతోనమ్మ, రంగమ్మ, సుగుణ, శిరీష, శాంతి, వీరమ్మ, కీర్తన, పద్మ, రిజ్వానా, కరుణ, లలిత, శాంతి, సోమక్క, లక్ష్మిదేవి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు గూళ్యం గాదిలింగేశ్వరస్వామి హుండీ లెక్కింపు

**హాలహర్వి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;** మండలంలోని గూళ్యం శ్రీ గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవం సందర్భంగా బుధవారం హుండీ లెక్కింపు చేస్తున్నట్లు ఆలయ కమిటీ ఈఓ రాధాకృష్ణ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయని ఆయన తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రజలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం హుండీ లెక్కింపు చేసి ఆలయ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల రిలేనిరాహారదీక్షలు



**వెల్దుర్తి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ఏపి అంగన్‌వాడీవర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన రిలేనిరాహారదీక్ష మంగళవారానికి రెండో రోజుకు చేరుకుంది.ఆ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు చాందినీ ఆధ్వర్యంలో వెల్దుర్తి మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో రిలేనిరాహారదీక్ష చేస్తున్న సంధ్యారాణి, సుజాత, మధుతేజశ్రీ, రేవతి, మేరీగోల్డ్ అనే అంగన్‌వాడీటీచర్లకు వెల్దుర్తి మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, చిన్నవ్యాపారస్తుల సంఘం నాయకులు రామాంజనేయులు, సభ్యులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటిసి సుంకన్న మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సర్వేలో పాల్గొంటూ ఒక వైపు, మరోవైపు చిన్నారులను, గర్భిణీలను, బాలింతలను చూసుకుంటూ అన్ని రకాల పోషకాహారాలు ఇస్తూ విశేషసేవలు అందిస్తున్నారన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీటీచర్లు, ఏఐటియుసి మండల అధ్యక్షులు మాధవస్వామి, చిన్నవ్యాపరస్తుల సంఘం మండల నాయకులు రామాంజనేయులు, అనిల్, బాష తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహస్వామి ఆలయ ట్రస్టు బోర్డుమెంబర్‌గా జి.కె.సుధాకర్



**హొళగుంద, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;** ఉరుకుంద లక్ష్మి నరసింహస్వామి ఆలయ ట్రస్టు బోర్డు మెంబర్‌గా ఎండీహళ్లి సర్పంచ్ జి.కె.సుధాకర్ నియామకమైనట్లు జి.కె.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎండీ హళ్లి సర్పంచ్ జి.కె.సుధాకర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తనకు లక్ష్మి నరసింహస్వామి ఆలయ ట్రస్టు బోర్డుమెంబర్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠ జ్యోతిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామదేవతకు ప్రత్యేక పూజలు

– వైసీపీ ఇంచార్జి రాజీవ్‌రెడ్డి



**నందవరం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో గ్రామదేవత కోటేశ్వరీ మాతకు ఎమ్మిగనూరు వైసీపీ ఇంచార్జి ఎర్రకోట రాజీవ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాచాపురం గ్రామ వైసీపీ నాయకులు ఆయనకు పూలవర్షంతో ఘనస్వాగతం. ముందుగా అమ్మవారికి పూజలు నిర్వహించుకొని రాజీవ్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మిగనూరు తరుపున ఎన్నికల్లో నిలబడి అత్యంతక మెజార్టీతో గెలిపించాలని శ్రీకోటేశ్వరీ మాతను మనస్ఫూర్తిగా ప్రార్థించారు. నూతనంగా తెలుగుదేశం పార్టీ నుండి వైసీపీ పార్టీలోకి చేరిన సుధాకర్‌రెడ్డి గృహానికి ఆయన వెళ్లారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి గడ్డం లక్ష్మీనారాయణరెడ్డి, నందవరం వైసీపీ నాయకులు చుక్కా మల్లేష్, లక్ష్మన్న, బసవరాజు గౌడ్, జిల్లా యువజన కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, మాచాపురం గ్రామ వైసీపీ అధ్యక్షులు అగోలి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు దీలిప్, గ్రామ వైసీపీ నాయకులు బషిరెడ్డి, శంకర్‌రెడ్డి, శాంతిరెడ్డి, పరమటగేరి గోపాల్, సంపోగ్గు జయరాజు, మోహన కృష్ణ, సత్యన్న, యాకోబు, తిక్కన్న, సతీష్, యేజ్కేలు, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పగిడ్యాలలో పొలం బడి



**పగిడ్యాల, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాలలో జిఏపి పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి డి.మురళీధర్ మంగళవారం శనగపంట క్షేత్రదినోత్సవం నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి డి.మురళీధర్ రైతులు ప్రస్తుతం తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. రైతులకు సంబంధించిన రైతు విశిష్టసంఖ్య రైతు యాప్ ,కిసాన్ డ్రోన్ ను రైతులు యాప్‌లో ఏవిధంగా బుక్ చేసుకోవాలో వ్యవసాయశాఖ అధికారి డి.మురళీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ సిబ్బంది ఏపి సిఎన్ఎఫ్ స్టాఫ్ రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ను పొదుపుగా వాడండి...

– విద్యుత్ శాఖ సీజీఎం పద్మ – వెలమకూరులో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం



**దేవనకొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;** విద్యుత్‌ను పొదుపుగా వాడాలని విద్యుత్ శాఖ సీజీఎం పద్మ సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని వెలమకూరులో కరెంటోళ్ల జనబాట కార్యక్రమం చేపట్టారు. రైతులకు సకాలంలో విద్యుత్ అధికారులు అందుబటులో ఉన్నారా... వ్యవసాయ మోటార్లకు కరెంట్ సకాలంలో సరఫరా చేస్తున్నారా, గ్రామంలో రైతులకు విద్యుత్ సమస్యలు ఏవైనా ఉన్నాయా లేదానని సీజీఎం పద్మ రైతులను, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్య వస్తే జూనియర్ లైన్‌మెన్ నవాబ్‌కు తెలియజేయాలన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, డీఈ విజయరాజ్, ఏడీ మదన్మోహన్, ఏఈ రవీంద్ర, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# బీజేవైఎం కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలి..!

**: జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్రాంతి నాయుడు బోయ**



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ఈనెల 21వ తేదీన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన బీజేవైఎం కార్యకర్తల పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల కాంగ్రెస్‌జిల్లాల నూతనఅధ్యక్షుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో ఉన్న క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన ఏఐ సమ్మిట్ లో చైనా డ్రోన్లను ఉపయోగించారని మా యువజన కాంగ్రెస్ నాయకులు తప్పును చూపించడం జరిగిందని, వాటిని జీర్ణించుకోలేని బిజెపి పార్టీ వాళ్ళు జిల్లాల కాంగ్రెస్ కార్యాలయాల పైన దాడులు జరపాలని పిలుపునివ్వడం జరిగిందని, కానీ ఒకరోజు ముందే జిల్లా ఎస్పీ కు మరియు సంబంధిత కర్నూలు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కు సమాచారం అందించామని పార్టీ కార్యాలయం ముందు పోలీసు భద్రత ఏర్పాటు చేసినా బీజేవైఎం కార్యకర్తలు పోలీసుల సమక్షంలోనే జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గేటును మరియు జిల్లా నాయకుల ఫ్లెక్సీలను, పోస్టర్లను ధ్వంసం చేయడం, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు మా అగ్ర నాయకుడైన రాహుల్ గాంధీ ను తీవ్ర పదజాలంతో దూషించడం, ఆయన దిష్టిబొమ్మను దహ దహనం చేయడం, పార్టీ కార్యాలయంలోనికి కోడి గుడ్లను, టమోటాలను విసరడం విషయం తెలిసిందే. ఇది మంచి పద్ధతి కాదని తప్పును తప్పుగా చూపిస్తే ఇలా దాడులకు పాల్పడడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా మాట్లాడే హక్కు ఉంటుందని కానీ దాడులకు పాల్పడడం నీతిమాలిన చర్య అని ఇలాంటి దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, పార్టీ కార్యాలయాల పైన కర్నూలు చరిత్రలో ఎప్పుడు దాడులు జరిగిన సందర్భాలు లేవని మీరు నిరసన తెలియజేయాలనుకుంటే ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిరసన తెలుపుకోవాలని హితవు పలికారు. అనంతరం క్రాంతి నాయుడు బోయ ఆదేశాల మేరకు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ని బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, విశ్రాంత పోలీసు అధికారి జాన్ సదానందం, వార్డు ఇన్చార్జీలు షేక్ షబ్బీర్, మహమ్మద్ జావిద్, రైతు సంఘం నాయకులు బస్తిపాడు దస్తగిరి మొదలగువారు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ను కలిసి దాడి చేసిన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఫిర్యాదు చేయడం జరిగిందని క్రాంతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

# బీసీలకు స్థానిక సంస్థల్లో 34 రిజర్వేషన్ పట్ల హర్షం



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** అసెంబ్లీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడంపై నాయిబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం కర్నూలు బీ క్యాంపులోని బీసీ భవన్‌లో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు స్థానిక సంస్థల్లో ఉన్న రిజర్వేషన్లను తగ్గించడం వల్ల వేలాది మంది బీసీలు పదవులు కోల్పోయారని గుర్తు చేశారు. టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి ఎన్నికల హామీ మేరకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం అభినందనీయమని అన్నారు. బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొంటూ, 34 శాతం రిజర్వేషన్ల పెంపుపై రాజారంజన్ ఏకసభ్య కమిషన్‌ను నియమించి 45 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించడం బీసీలకు మేలు చేసే చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు.

# షేక్ హసీనాను పరామర్శించిన డిఎల్ఎస్ కార్యదర్శి



**కర్నూల్ లీగల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కి వెళ్లి గాయపడిన షేక్ హీనాను, తల్లిదండ్రులను పరామర్శించారు. ఇటీవలే స్థానిక బండి మిట్ట నందు గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ కి మూడవ తరగతి చదువుతున్న షేక్ హీనా అనే విద్యార్థినికి నిప్పు అంటు కొని గాయాలు అయి చికిత్స పొందుతోంది. ఈ మేరకు ఆయన హాస్పిటల్ ను సందర్శించాడు. షేక్ హీనా ఆరోగ్య వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అంతకుముందు ఎడ్యుకేషన్ అధికారి సురేంద్ర ప్రసాద్ తో కలిసి ఈ పాఠశాలను సందర్శించి అధ్యాపకులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాధవి నగర్ నారాయణ హై స్కూల్ నందు తరగతి గదిలో సీలింగ్ ఫ్యాన్ ఊడి విద్యార్థులపై పడిన ఘటనపై అక్కడికి వెళ్లి విద్యార్థులను పాఠశాల అధ్యాపకులను విచారించారు. గాయపడిన సాయిచరణ్ సహచర విద్యార్థులను పరామర్శించారు. ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే ఉచితంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని స్కూలు యాజమాన్యం వారిని ఆదేశించారు.

# నిత్యాన్నదాన సత్ర ఉపాధ్యక్షుడిగా మేకల ఈశ్వరయ్య



**కర్నూలు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** శ్రీశైలంలోని అఖిల తొగట వీరక్షత్రియ సేవా సంఘం, చౌడేశ్వరి దేవి నిత్యాన్నదాన సత్రం ఉపాధ్యక్షుడిగా మేకల ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం కల్లూరులోని స్థానిక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మాదం శ్రీనివాసులు 2016 నుంచి ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నాడు. అయన ఆరోగ్యం సరిగా లేని కారణంగా నూతన ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్యను ఎన్నుకుని సంఘానికి సంబంధించిన మినిట్స్ పుస్తకం తదితర పూర్తి బాధ్యతలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు మేకల ఈశ్వరయ్య మాట్లాడుతూ శ్రీశైలంలోని నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి, సంఘంకు సేవ చేసుకునే భాగ్యం తనకు కలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# హైవేల పై దారి దోపిడీలు అరికట్టాలి



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** కర్నూలు హైవే రోడ్లపై పందుల యాజమాన్యాలపై జరుగుతున్న దారి దోపిడీలను వెంటనే అరికట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప డిమాండ్ చేశారు. కర్నూలులో మీడియాతో మాట్లాడుతూ, కర్నూలు నుంచి బెంగళూరుకు పందులను తరలించే సమయంలో హైవేలపై దుండగులు అడ్డగించి దోపిడీలకు పాల్పడుతున్నారని తెలిపారు. పందుల యాజమాన్యాలు తమకు అన్యాయం జరిగిందని ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదులు చేసిన స్వీకరించకుండా ఎటకారంగా మాట్లాడటం సరికాదని, శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు ఇలాంటి వైఖరి అవలంబిస్తే బాధితులు ఎవరిని ఆశ్రయించాలని ప్రశ్నించారు. హైవేలపై దారి దోపిడీలకు పాల్పడుతున్న వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని, బాధితుల ఫిర్యాదులను స్వీకరించి న్యాయం చేయాలని ఆయన పోలీసు అధికారులను కోరారు. పందుల యాజమాన్యాల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పందుల పెంపకం దారులు మద్దిలేటి, చిన్న బాలకొండన్న, రాజు, శేఖర్, చింతకుంట రమేష్, శివ, రాముడు, శంకర్, తిరుమల్, అంజయ్య, నాగన్న, రామస్వామి, పాల్గొన్నారు.

# ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు..



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** కర్నూల్ నగర శివారు ప్రాంతం సుంకేసుల రోడ్డులో ఉన్న ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ప్రింటర్స్ డే వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కర్నూల్ ప్రింటర్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ ప్రింటింగ్ పితామహుడు జోహానెస్ గుటెన్‌బర్గ్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 24న ఈ వేడుకలను నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిశ్రమల అధికారి సి అశోక్ కుమార్, జనరల్ మేనేజర్ ఎం జోహార్ బాబు మరియు కెనరా బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ డివిజనల్ మేనేజర్ యస్.ఆర్. రామచంద్రరావు పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ ప్రింటింగ్ రంగం ప్రాధాన్యం ఎప్పటికీ తగ్గదని, విద్య, ప్రచారం, సమాచార వ్యాప్తిలో ప్రింటింగ్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రింటింగ్ రంగంలో యువతకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, నూతన యంత్రాలు, డిజిటల్ టెక్నాలజీ వినియోగంతో రంగం మరింత అభివృద్ధి చెందాలని వారు అభిప్రాయపడ్డారు. అభివృద్ధి కోసం బ్యాంకు లో ఎలా రుణం పొందాలో క్లుప్తంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మారుతి కుమార్, సెక్రటరీ ఎం.పురుషోత్తం, ట్రెజరర్ మురుగన్, వైస్ ప్రెసిడెంట్ మోహన్, వీర శేఖర్, కమిటీ మెంబర్స్ కిషన్, శ్రీను, మధు మరియు ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, గ్రాఫిక్ డిజైనర్లు, బైండర్లు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT: AT KUKATPALLY
O.S. NO. 145 OF 2024
BETWEEN:
N.R. Constructions ...Plaintiff
AND
K.Narsa Reddy & Others ... Defendants
To,
Mr. Onteddu Shouri Reddy, S/o. Sri Oteddu Tirupal Reddy, Aged about 76 years, Occ: Business, Resident of Peddabodanam Village, Allagadda Taluq, Kurnool District, Andhra Pradesh.
Whereas the above named plaintiff filed a suit in O.S. No. 145 of 2024 along with IA No. 1302 of 2024 and IA No.1303 of 2024 before the Hon'ble VI Additional District Court, Rangareddy at Kukatpally, for declaration, cancellation of consequent sale deeds and other reliefs as the defendant Nos 8 to 20 started interfering with the peaceful possession of Suit Schedule Property of the plaintiff claiming to have purchased the same vide sale deed document' No. 16313/2023 dated 17.10.2023 and sale deed document No. 20334/2023 dated 18.12.2023 and other allied reliefs. As the notices sent to you by registered post were returned with postal endorsement 'that the said persons have left without intimation'. The Hon'ble Court was pleased to order substitute service by way of paper publication vide order dated 05.12.2025 and posted matter to 06.03.2026.
You are therefore directed to appear before the Hon'ble Court in person or through a duly instructed Counsel on 06.03.2026 at 10.30 am, failing which, the Hon'ble Court may proceed further in the matter in your absence.
//BY THE ORDER OF THE COURT//
M/s. L. Venkateshwar Rao, L. Prasad Rao
Advocates
Flat No. 513, 5th Floor
Royal Pavilion Apartments
Ameerpet, Hyderabad – 016
Ph. No. 9848653438
Email: vrlawyers68@gmail.com

# రూ.2 లక్షల భీమా చెక్ అందజేసిన బ్యాంక్ మేనేజర్



**నందికొట్కూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** గార్గేయపురం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో ఖాతాదారునిగా ఉన్న వ్యక్తి మృతి చెందడంతో ఆయన భార్యకు రూ.2 లక్షల చెక్కును బ్యాంక్ మేనేజర్ అన్వర్‌బాష అందజేశారు. మిడుతూరు మండలం 49-బన్నూరు గ్రామానికి చెందిన చందమాల చిన్న వెంకటరమణ ఇటీవలే గుండె నొప్పితో మృతిచెందాడు. అయితే మృతుడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో ఖాతా దారునిగా ఉంటూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన కింద ప్రతి సంవత్సరం రూ.436లు చెల్లించాడు. ఆయన మృతి చెందడంతో బ్యాంక్ ఖాతాలో నామినీగా ఉన్న ఆయన భార్య ఆనందమ్మ కు బ్యాంక్ మేనేజర్ మరియు అసిస్టెంట్ మేనేజర్ జి.పద్మావతి మంగళవారం చెక్కును అందజేశారు. బ్యాంక్ ఖాతాదారులందరూ ఇన్సూరెన్స్ చెల్లించే విధంగా ఉండాలని, ఇది కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నాగార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ రియాజుద్దీన్, ఎస్ఎస్‌టి సంస్థ పీడి ఆంజనేయులు, బిఓఏ మమత తదితరులు పాల్గొన్నారు.

# చప్పగా సాగిన.. మండల సర్వసభ్య సమావేశం..!




**తుగ్గలి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం చప్పగా సాగింది. ఎంపిడివో విశ్వమోహన్ ఆధ్వర్యంలో ఎంపిపి రాచపాటి రామాంజనమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంభంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాలలో అమలు జరుగుతున్న పథకాల ప్రగతి ,తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య వంటి అంశాలను చదివి వినిపించారు. సభ్యులు తమ గ్రామాల సమస్యలను ప్రస్తావించగా అధికారులు వాటిపై స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతు యూనిఫైడ్ ఫ్యామిలీ మెంబర్స్ సర్వే వల్ల ఏఎన్ఎం లకు పని భారం అధికమైందన్నారు. హెల్త్‌కు సంభంధించిన సర్వేలే చాలా ఉన్నాయని, యూనిఫైడ్ ఫ్యామిలీ మెంబర్స్ సర్వే చేయడం వల్ల తమ సర్వేలు నిలిచిపోయి జిల్లాలో తాము చాల వెనుబడ్డామని వారు తెలిపారు. అయితే కీలక అంశాలపై లోతైన చర్చ లేక పోవడంతో సమావేశం చప్పగానే ముగిసినట్లు సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ ఎంపిపి ఎర్ర నాగప్ప, తహాసిల్దార్ రవి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల వేతనాలు పెంచకుంటే.. మూల్యం తప్పదు..

**నందికొట్కూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు అంగన్వాడీ కార్యకర్తల, ఆయాల వేతనాలు తక్షణం పెంచకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని సిఐటియు జిల్లో నాయకులు టి.గోపాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్ హెచ్చరించారు. మంగళవారం అంగన్వాడి వర్కర్స్ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని స్తానిక ఐసిడియస్ కార్యాలయం వద్ద రెండవ రోజు యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు డి,మదార్‌బీ అధ్యక్షతన రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్తిత కావస్తున్న రెండు బడ్జెట్‌లలో అంగన్వాడీల వేతనాల పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడం వలన వారికి తీరని అన్యాయం జరిగినట్లేనని వారు వివర్శించారు. సమస్యలు పరిష్కారించక పోతే మార్చి రెండున ఛలో విజయవాడ కార్యక్రమానికి అంగన్వాడీలు భారీగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. అంగన్వాడీలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు వాల్మీకి సంఘం మరియు సామాజిక సేవా నాయకులు గుజ్జుల గౌరీశ్వరనాయుడు రిలే దీక్ష లకు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.



# పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి




**ఆలూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, ష్కాలర్‌షిప్పులకు సంభంధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అలాగే జీవో నెం.77ను రద్దు చేయాలని పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి మునిస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం స్తానిక ఐటిఐ కళాశాల నందు ఈ నెల 27న విజయవాడలో జరిగే దర్నా పోష్టర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్టంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగ సమస్యలు పరిష్కారించడంలో పూర్తిగా విఫలమైందని కేవలం రూ.1200 కోట్లు ఫీజు బకాయిలు విడుదల చేసి మిగితా బకాయిలను గాలికి వదిలేయడం సరికాదని ఆయన తెలిపారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం 27న విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరుగు మహాధర్నాను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు కార్తీక్, మనోహార్, షబ్బీర్, సాయికిరణ్, సుదర్శన్, పవన్‌కుమార్ , సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో వైద్యసేవలు అంధించాలి



**పత్తికొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో ఉండే వారి పేదలకు నూతనంగా ఎంబిబిఎస్ పట్టా పొందిన వారు వైద్య సేవలు అంధించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ దగ్గుమాటి శ్రీహారి అన్నారు. మంగళవారం పత్తికొండ నివాసులైన జి. ఇబ్రహీం శంషద్ బేగం దంపతుల కుమార్తె ఎస్.ఎం.పర్వీన్ నంద్యాల శాంతిరాం మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసుకొని చైర్మన్ శ్రీహారి చేతుల మీదుగా ఎంబిబిఎస్ పట్టా అందుకున్నారు. ఈ సంధర్భంగా పర్వీన్ మాట్లోడుతు తన వంతు సహాయంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అంధించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# 27న విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలి




**నందికొట్కూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతు ఈ నెల 27న విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పి.డి.యస్.యు.డివిజన్ అధ్యక్షుడు శ్యామ్‌నాయక్, సహాయ కార్యదర్శి అజయ్ పిలుపు నిచ్చారు. మంగళవారం స్తానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ధర్నా గోడ పత్రికలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్స్‌షిప్పులు దాదాపు 7600కోట్లు బకాయిలు పెండింగ్‌లో ఉంటే అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో పెట్టుకొని కేవలం కంటి తుడుపుగా 1200 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అలాగే ఉన్నత విద్యను అభివృద్ది చేస్తామని చెప్పిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేడు బడ్జెట్ సమావేశంలో ఉన్నత విద్యకు కేవలం 0.77శాతం నిధులు కేటాయించడం ధుర్మార్గమన్నారు. ప్రభుత్వ యూనివర్శిటీలలో ఖాళీగా ఉన్న 4200 పోష్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికై 27న జరిగే విజయవాడ ధర్నా జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు డివిజన్ నాయకులు అంజి, శివ, జగదీష్, గణేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలి



**తుగ్గలి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** దళితులపై జరుగుతున్న దాడులు, అణిచివేత ఘటనలను అరికట్టాలంటే ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో-కన్వీనర్ రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ డిమాండ్ చేశారు. మంగళవాఆరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు దళితులపై జరుగుతున్న దాడుల కేసులు నమోదు అయినప్పటికి విచారణలు సంవత్సరాల తరబడి సాగడం వలన ధభాధితులకు న్యాయం ఆలస్యం అవుతొందన్నారు. న్యాయం ఆలస్యమైతే నిందుతులకు ధైర్యం పెరిగి దళితులపై దాడులు పునరవృతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం లో దళితులపై దాడులు రోజురోజుకు పెరిగి పోతున్నాయని, ఎస్సీ,ఎస్టీ, అట్రాసిటిస్ నిరోధక చట్టం కింద నమోదు అయ్యే కేసులకు ఫాస్ట ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి వేగవంతంగా విచారణ చేపట్టాలని ఆయన కోరారు. కేసులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలనిభధితులకు తక్షణ ఆర్థిక సహాయం, న్యయ సహాయం మరియు భధ్రత కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులికొండ, రామాంజినేయులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి బలమైన పునాది.. ఖచ్చితమైన గణాంకాలు

- పారదర్శకంగా,సమ గ్రంగా డేటా సేకరణ చేయాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధిః**

దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన గణాంకాలు బలమైన పునాది వంటిందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. మంగళ వారం నంద్యాల పట్టణంలోని అయ్యలూరు మెట్టలో ఉన్న ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జనగణన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన గణాంకాలు బలమైన పునాది వంటివని ఖచ్చితమైన సమగ్రమైన పారదర్శక సమాచార సేకరణ ద్వారా ప్రభుత్వ సక్షేమ పథకాల అమలుకు స్పష్టమైన దశ నిర్దేశం లభిస్తుందని తెలిపారు. జనగణన ప్రక్రియలో ప్రతి అధికారి అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని ఇంటింటి సమాచారాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదుచేయాలని అదేశించారు. సేకరించి గణాంకాల అధారంగానే విద్య, వైద్యం ఉపాధి గృహ నిరా మ్మాణం మౌలిక వసతుల ప్రణాళికలు రూపుదిద్దుకుంటాయని పేర్కొన్నారు. ఎటు వంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.

**జనాభా గణన (సెన్సెస్) ముఖ్యసూచనలుః** డూప్లికేషన్ నివారణ ఒకే వ్యక్తి వివరాలు రెండుసార్లు నమోదుకాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఇతర ప్రాంతాల్లో చదువుకునే లేదా ఉద్యోగం చేసే వారి నమోదుపై స్పష్టత తీసుకోవాలి.

**ఒకేచోట నమోదుః** వ్యక్తి ఎక్కడ నమోదు కావాలనుకుంటున్నారో నిర్ధారించుకొని, ఒకే చోట నమోదు చేయాలి. హాస్టళ్లు అశ్రమాలు, ఎన్‌జీవోలు నిర్వహించే వసతి గృహాల్లో నివసించేవారిని ఇన్స్టిట్యూషన్ కింద పరిగణించి నమోదుచేయాలి

**శిక్షణ ప్రాముఖ్యతః** ఎన్నికల శిక్షణకు ఇచ్చే ప్రాధాన్యతతోనే సెన్సెస్ శిక్షణ కూడ తీసుకోవాలని శిక్షణలో నేర్చుకున్న అంశాలను కిందిస్థాయి సిబ్బందికి సమగ్రంగా వివరించాలని సూచించారు. సిపిఓ స్టాటికల్ అధికారులు మరియు చార్జ్ అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు.

**ప్రత్యేక సూచనలుః** ప్రతి 1000 మంది జనాభాను ఒక యూనిట్‌గా పరిగణించి సుమారు నాలుగు బ్లాక్‌లుగా విభజించి గణన నిర్వహించాలి. చెంచు పెంటలు దూర ప్రాంత నివాసాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. గ్రామ పరిధిలో స్పష్టతతో నివాసాల గుర్తింపు జరపాలి. గ్రామ పరిధి స్పష్టతతో నివాసాల గుర్తింపు జరపాలి. జనాభా భౌగోలిక విస్తీర్ణణాన్ని బట్టి తగిన సంఖ్యలో ఎను ్యమరేటర్లను నియమించాలి. ఏ ఒక్కవ్యక్తి గణనకు దూరం కాకుండా సమగ్రతతో పనిచేయాలి. శిక్షణ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ అండ్ చీఫ్ ప్రిన్సిపల్ సెన్సెస్ అఫీసర్ డా.జగన్నాథ్, డిప్యూటి డైరెక్టర్ అండ్ డిప్యూటి చీఫ్ ప్రిన్సిపల్ సెన్సెస్ అఫీసర్ దిబ్బకర్ బరిహ జిల్లా ఇనార్జీ స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ జి విష్ణు మాధురి, డిఆర్వో రామునాయక్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు అన్ని మండలాల తహశీల్దార్‌లు, ఎంపీడివోలు పాల్గొన్నారు.

# ఆటోను ఢీక్నొన కారు.. ముగ్గురికి గాయాలు

- కేసు నమోదు చేసిన పోలీసులు



**మంత్రాలయం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;**

నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయాలపాలయ్యారు. వివరాల మేరకు... ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామానికి చెందిన సాతర్ల రాజు మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామానికి చెందిన బోయ నరసప్ప, సూగూరు గ్రామానికి చెందిన కురువ తిక్కన్న అనే ముగ్గురు వ్యక్తులు ఎమ్మిగనూరు నుంచి ఆటోలో మంత్రాలయం వస్తున్నారు. అయితే అదే సమయంలో కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా ఎరిగేర గ్రామానికి చెందిన రామకోటేష్ అనే వ్యక్తి తన కారును అతి వేగంగా నడుపుతూ ఆటోను ఢీకొట్టాడు. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న రాజు, నరసప్ప, తిక్కన్నలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. గాయాలపాలైన వారిని 108 వాహనంలో ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించగా, వైద్యుల ఆదేశాల మేరకు వీరిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# బీసీ హక్కుల సాధనకు నూతన కార్యాలయం




**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

కర్నూలు నగరంలోని బిర్లా కాంపౌండ్, సాయి వసంత్ కాంప్లెక్స్‌లో అఖిల భారత బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి కార్యాలయాన్ని మంగళవారం మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సమితి జాతీయ అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కేపీ అభిరామ్ అధ్యక్షత వహించారు. బీసీల హక్కుల కోసం ఈ కార్యాలయం కీలకంగా పనిచేస్తుందని కేఈ ప్రభాకర్ అన్నారు.బీసీలు దేశ జనాభాలో మెజారిటీగా ఉన్నప్పటికీ రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం లేదని అభిరామ్ ఆవేదన వ్యక్తం చేశారు.చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి బీసీ కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.బీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వాలని మహిళా నేతలు కోరారు. యువత ఉద్యమ స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘాల నాయకులు కేఈ ప్రభాకర్ చంద్రకళ బాయ్ పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ మంత్రిని కలిసిన టీడీపీ జిల్లా అధ్యక్షురాలు

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;**



అమరావతిలోని సచివాలయంలో మైనింగ్ భూగర్భ శాఖ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను మంగళ వారం కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పలు అభివృద్ధి, మైనింగ్ ప్రభావిత గ్రామాల సమస్యలను, ఎక్సైజ్‌శాఖకు సంబంధించిన విషయాల గురించి వివరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు.

# అత్యంత వైభవంగా పులికొండ రంగనాథస్వామి రథోత్సవం

**పత్తికొండ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:**



కొలిచే వారికి కొంగుబంగారం, సంతాన వరుడుగా ప్రసిద్ది చెందిన శ్రీ పులికొండ రంగనాథ స్వామి బ్రహోత్సవ వేడుకలు దేవదాయ ధర్మధాయ శాఖ కార్యదర్శి వీరయ్య ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం స్వామివారికి విశేష పూజలు, ఆకు పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పత్తికొండ మండలం పులికొండ గ్రామంలో దదాపు 350 ఏళ్ళ క్రితం నుండి స్వామివారు ఇక్కడ సంతాన వరుడుగా భక్తులచే పూజలు అందుకుంటున్నారని, అందులో భాగంగానే మంగళవారం బ్రహోత్సవాల వేడుకలు జరుగుతున్నాయని గ్రామ పెద్దలు తెలిపారు. సాయంత్రం స్వామివారు రంగరంగ వైభవంగా అలంకరించిన రథంలో స్వామివారు ఆశీనులు కాగా అశేష భక్తజనుల మధ్య స్వామివారి రథం గ్రామ పురవీదుల గుండా తిరుగుతు భక్తులకు దర్శన మిచ్చారు. రథోత్సవాన్ని తిలకించేందుకు కర్నూలు జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహోత్సవాల సంధర్భంగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భంధోబస్తు నిర్వహించారు.

# నిర్మాణంలో ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

- హౌసింగ్ పీడీ చిరంజీవి



**హొళగుంద, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;**

మండలంలో ప్రభుత్వం ద్వారా నిరుపేదలకు ఇచ్చిన పక్కా గృహాల నిర్మాణాన్ని లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ పీడీ చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలు కొన్ని పూర్తి దశలో, మరికొన్ని అసంపూర్తి దశలోనూ, ఇంకా కొన్ని అరకొరగా ఉన్నాయన్నారు. వాటిని ప్రస్తుత సంవత్సరం మార్చి 26వ తేదీలోగా లబ్ధిదారులంతా పూర్తి చేసుకోవాలని సూచించారు. హౌసింగ్ ఏఈ రవివర్మను నిర్మాణదశలో ఉన్న గృహాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ విజయ్‌కుమార్, ఎంపీడీఓ విజయలలిత, ఏఈ రవివర్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సర్పంచుల.. రాజీనామా..?






- ఉరుకుంద ఈరన్న దేవస్థాన చైర్మన్ పదవి ఇతర నియోజకవర్గం వారికి ఇవ్వడం పట్ల అసంతృప్తి

**కౌతాళం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;**

ఉరుకుంద ఈరన్నస్వామి (లక్ష్మి నరసింహస్వామి) దేవస్థాన చైర్మన్ పదవిని నియోజకవర్గ పరిధిలో ఉన్న వారికి కాకుండా వేరే వారికి ఇచ్చినందుకు కౌతాళం మండలంలోని దొమ్మలదిన్నె, కుంబలనూరు, తిప్పలదొడ్డి, ఉరుకుంద సర్పంచులు రాజీనామా చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఉరుకుంద సర్పంచ్ రాధ, తిప్పలదొడ్డి సర్పంచ్ లక్కే హనుమంతమ్మ, కుంబలనూరు సర్పంచ్ వీరేష్, దొమ్మలదిన్నె సర్పంచ్ మమతలు రాజీనామా చేసిన వారిలో ఉన్నట్లు తెలిసింది..?ఉరుకుంద ఈరన్న స్వామి వారి దేవస్థాన చైర్మన్ పదవి ఇతరులకు కేటాయించడం పట్ల వారు అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.

# తూ తూ మంత్రంగా సాగిన ఉపాధి తనిఖీ.. ప్రజావేదిక

- పనులను గాను రూ.14.09 కోట్లు
- రికవరి రూ.1.64 లక్షలు
- సిబ్బంది తప్ప జనం లేని ప్రజావేదిక




**గోనెగండ్ల,ఫిబ్రవరి,24,ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో అవరణం నందు మంగళవారం ఉపాధి పనులపై తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి డ్వామా పీడీ మాధవిలత,అడిషనల్ డీపీ లోకేశ్వర్ హాజరయ్యారు.ఉపాధి హామీ చట్టంలో బాగంగా మండలంలోని పంచాయతీలలో ఎప్రిల్ 1,2024 ను ంచి 2025 వరకు జరిగిన పనులకు 19వ విడత సామాజిక తనిఖీ బృందం వారు తనిఖీ చేశారని వారు తెలిపారు.ఉపాధి తనిఖీ ప్రజావేదికకు అధికారులు,ఉపాధి సిబ్బంది తప్ప జనం రాలేదు.కేవలం తూ తూ మం త్రంగా అదికారులు,సిబ్బంది ఈ సమావేశాన్ని ముగించారు.తనిఖీ పై సర్వే జరుగు తున్న విషయాన్ని కూడా గోప్యంగా ఉంచారు.గోప్యంగా విచారణ జరిపి నివేధికలు తయారు చేసుకున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఈఏడాది జరిగిన ఈ పనులకు సంబంధించిన ఈ తనిఖీలో గుర్తించిన అంశాలపై మంగళవారం ప్రజావేధిక నిర్వహించారు.ఈ ఏడాది ఉపాధి హామీ కింద 1357 పనులు గుర్తించారు.అందులో ఎన్ఆర్ఈజీఎస్ కింద 1250 పనులు,పీఆర్ కింద 94 పనులు,హౌసింగ్ కింద 3 పనులు,ఆటవీశాఖ పనుల కింద 3,సర్వశిక్షాఅభ్యాన్ కింద 1 పనిని, గుర్తించారు. ఇందుకు సంబందించి కూలీలు, మెటీరియల్ కింద మొత్తం కలిపి రూ.14.09కోట్ల నిధులతో పనులు చేపట్టారు.సామాజిక తనిఖీలో భాగంగా గత వారం రోజులుగా తనిఖీ బృందం 28 గ్రామాలలో పర్యటించింది.కూలీలను, ఆయా గ్రామాలలో జరిగిన పనులను వారు పరిశీలించారు. ఎక్కడ అవినీతి జరిగింది,అనే కోణంలో తనిఖీ చేశారు. అందులో రూ.1.02 లక్షల అవినీతి జరిగిందని ఆమొత్తం ను రికవరి చేయాలని అధికారులకు సూచించారు.28 గ్రామాలలో తనిఖీ చేసిపెనాల్టి కింద రూ.62 వేలు వేశారు.మొత్తం రికవరి రూ.1.64 లక్షలు,వీటిని ఉపాధి అధికారులు ఫీల్డ్అసిస్టెంట్ దగ్గర నుంచి రికవరి చేయాల్సి ఉంది. మంగళవారం జరిగిన ప్రజావేదిక కార్యక్రమంలో కేవలం అదికారులు,ఉపాధి సిబ్బంది తప్ప జనం లేక పోవడం పట్ల పలువురు విమర్శిలు గుప్పించారు.ఈ కార్యక్రమంలో అంబడ్స్‌మెన్ సురేంద్రకుమార్, డీప్యూటీ ఎంపీడీవో అనంతశయన,పీఆర్‌డీఈ చంద్రశేఖర్,ఏఈ శివశంకర్,ఏపీఓ మహమ్మద్ భాషా, స్థానిక ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# జైలులో వసతులు పై.. పరిశీలన



**కర్నూలు లీగల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**

స్థానిక జిల్లా కారాగారం ను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బోర్డ్ ఆఫ్ విజిటర్స్ బృందం మంగళవారం నాడు సందర్శించారు. ఈ బృందంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి,జాయింట్ కలెక్టర్ నూరుల్ కామర్ మరియు జిల్లా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఉన్నారు. ఈ మేరకు ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, యోగక్షేమాలు సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఖైదీలకు అందిస్తున్న భోజనం, వసతులు, బ్యారెకుల పరిస్థితి పరిశుభ్రత, జైలు ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, జైలు కిచెన్ మొదలగు వాటిని పరిశీలించారు. అధికారులు స్వయంగా ఖైదీల భోజనాన్ని రుచి చూసి నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేశారు. జైలు రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందుతున్న విధానం, బెయిల్ మంజూరు, వాటి పరిస్థితి, షూరిటీ లేని ఖైదీలకు వ్యక్తిగత బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేసే అవకాశాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి మార్గదర్శకాలు చేశారు. జైలు ప్రాంగణంలోని పచ్చదనం, పరిశుభ్రత, క్రమశిక్షణ పై బోర్డు సభ్యులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పెండింగ్ సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి జైలు నందు ఏర్పాటు చేసిన ప్రిజన్ లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ మరియు క్లినిక్ ను తనిఖీ చేశారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ విజిటర్స్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ రాధిక, జిల్లా అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ వరలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిడబ్ల్యుడి విజయరాజు, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, జిల్లా ఇండస్ట్రీస్ ఆఫీసర్ అశోక్ కుమార్, డాక్టర్ మహేశ్వర ప్రసాద్, ఎ యల్ యస్ సి ఓ సురేంద్ర ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ సునీల్ రెడ్డి, జైలు అధికారులు, లీగల్ ఎయిడ్ న్యాయవాది సులోచన ఖైదీలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం ..!

: అభివృద్ధి పనులకు భూమి పూజ

**పెద్దకడబూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవర మాకాంత్ రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలో కోటి 90లక్షల రూపాయల 3.వీ క్రింద ఎన్ఆర్ఈజీఎస్ క్రింద మెటీరియల్ వర్క్స్ ద్వారా సి సి రోడ్లు మంజూరు కావడం జరిగిందని గ్రామాల్లో అభివృద్ధి చెందలంటే కూటమి ప్రభుత్వం తో సాధ్యమని తెలిపారు. కూటమి ప్రభుత్వం తో గ్రామా ల్లో అభివృద్ధి సాధ్యమని వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా ఒక జానెడు సిసి రోడ్డు గానీ,మూరీడు తారు రోడ్డు గాని, బారేడు మట్టి రోడ్డు గాని వేయని వైయస్సార్ నాయకులు ఇప్పుడు భూమి పూజలు చేయడం చాలా హాస్యాస్పదంగా ఉందని అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు వైఎస్ఆర్ నాయకులకు లేదని విమర్శించారు అభివృద్ధి అంటే కూటమి, కూటమి అంటే అభివృద్ధి. సంక్షేమం, అభివృద్ధి రెండు సమపాళ్లలో పరిపాలన సాగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు మీసేవ అంజినయ్య, మల్లికార్జున శివన్న, నరసింహులు, సిద్దార్థ్,బొగ్గుల నరసన్న డీలర్లు ఆశన్న, ఆదాం, హనుమంతు,తదితరులు పాల్గొన్నారు.



# కౌతాళం ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ..అడ్డుగా వెలిసిన తోపుడు బండ్లు

- బస్సుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిన వైనం

**కౌతాళం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన కౌతాళంలోని ఆర్టీసీ బస్టాండులో బస్సులకు అడ్డుగా అక్రమంగా తోపుడుబండ్లు వెలిశాయి. వివరాల్లోకి వెళితే.. కౌతాళంలోని బస్టాండులో రోజు రోజుకి ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోంది. దీనికి కారణణగా అడ్డుగా ఉన్న తోపుడు బండ్లు. తోపుడు బండ్లు పుట్ట గొడుగుల్లా వెలియడంతో బస్సుల రాక పోకలకు ఇబ్బందికరంగా మారింది.





ఇటీవల ఓ ఆర్టీసీ బస్సు ఓ కారుకు రాసుకుపోవడంతో కొంతసేపు వాగ్వాదానికి దిగారు. దారి లేకుండా రోడ్డుపై నిలుచుకున్న వాటిని తొలగించి ట్రాఫిక్ సమస్యను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండు ఆవరణలో వెలిసిన తోపుడుబండ్లను వేరే ప్రాంతంలో ఏర్పాటయ్యేలా చూడాలని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.



# దారి దోపిడీ.. దొంగ అరెస్ట్

**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త;**



ఈ నెల 7 వ తేదీన జరిగిన దారి దోపిడీ కేసులో దొంగను అరెస్ట్ చేశామని 4వ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విక్రమ సింహ తెలిపారు. వివరాల్లోకి వెళితే కర్నూల్ 1 టౌన్ ఏరియా, గడ్డ స్ట్రీట్ లో నివాసముండే షేక్ ఖలీల్ బాషా అను వ్యక్తి కర్నూల్ 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ లోని సంపత్ నగర్ లో ఉన్న తన కార్పెంటర్ షాపులో పని ముగుంచుకొని రాత్రి తన ఇంటికి వెళ్లే మార్గం లో పాత ఈద్గా వైపుగా వెళ్తున్న సమయం లో ఒక గుర్తు తెలియని వ్యక్తి అడ్డుగా వచ్చి డబ్బులు అడిగి, ఇవ్వనందున అతన్ని కొట్టి, తన వద్ద ఉన్న రియల్ మీ స్మార్ట్ ఫోన్, మోటార్ సైకిల్ హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ ఎపి21 ఎయు 6496 బైక్ ను ఎత్తుకెళ్లిపోయాడన్న ఫిర్యాదు పై పోలీస్ స్టేషన్ నందు దోపిడీ కేసు నమోదు చేశారు.దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు మోటార్ సైకిల్ యొక్క ఆచూకి ని కనుగొని సదరు మోటార్ సైకిల్ ను మరియు రియల్ మీ స్మార్ట్ ఫోన్ ను దొంగలించుకుపోయిన బంగారుపేట కు చెందిన నిందితుడు గిద్దయ్య ని గుర్తించి కోడుమూరు రోడ్ లోని రిలయన్స్ మార్ట్ వద్ద అతన్ని అరెస్ట్ చేసి, మోటార్ సైకిల్ ని, స్మార్ట్ ఫోన్ ని అతని వద్ద నుండి స్వాదీనం చేసుకొని రిమాండ్ కి తరలించడమైనదనీ సి ఐ తెలిపారు. ఈ సందర్భంగా తమ సిబ్బందిని అభినందించారు.

# వెల్దుర్తిలో వృద్ధుల ఆశ్రమాన్ని తనిఖీ చేసిన కర్నూలు ఆర్డీఓ

- వెల్దుర్తి రైల్వేస్టేషన్‌లో డంపు ఏర్పాటుకై స్థల పరిశీలన..

**వెల్దుర్తి,ఫిబ్రవరి24, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలో రామళ్ల కోట రోడ్డున ఉన్న చైల్డ్‌కేర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వృద్ధుల ఆశ్రమాన్ని మంగళ వారం కర్నూలు ఆర్డీఓ సందీప్‌కుమార్ తనిఖీ చేశారు.ఆశ్రమంలో ఉన్న ఎంతమంది వృద్దులు ఉన్నారో ఆర్డీఓ స్వయంగా పరిశీలించారు.వృద్దుల వివరాలను,ఫించన్‌లు రాని వారి వివరాలను తెలుసుకోవాలని ఇంచార్జ తహశీల్దార్ గురుస్వామిరెడ్డికి కర్నూలు ఆర్డీఓ సూచించారు.వృద్దుల స్నానపుగదులలో వసతులు కల్పించాలని నిర్వాహకులకు తెలిపారు. వెల్దుర్తి రైల్వేస్టేషన్‌ను సందర్శించి అక్కడ డంపు ఏర్పాటుకై స్థలసేకరణ విషయాలను రైల్వే సిబ్బందితో చర్చించారు.ఈకార్యక్రమంలో ఇంచార్జ్ తహశీల్దార్ గురుస్వామిరెడ్డి, ఆర్ఐ మంజుల,విఆర్వో పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వక్తృత్వ పోటీల్లో బసిరెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ



**నందికొట్కూరు,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:**

నంద్యాల లోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వేదికగా జన విజ్ఞాన వేదిక వారు మంగళవారం నిర్వహించిన జిల్లాస్థాయి వాక్చాతుర్యం పోటీలలో నందికొట్కూరు బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఆక్వాకల్చర్ నాలుగవ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థిని ఎస్.శ్వేత అత్యంత ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయిలోని పలు కళాశాలల విద్యార్థులతో పోటీ పడి తృతీయ స్థానాన్ని దక్కించుకొని విజయం సాధించింధని కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ కళాశాల విద్యార్థులు చదువుతో పాటు ఇటువంటి సామాజిక మరియు నైపుణ్య ఆధారిత పోటీలలో పాల్గొని రాణించడం మా విద్యార్థుల ప్రతిభ అని వారు విద్యర్థినిని ఘనంగా అభినంధించారు. శ్వేత సాధించిన విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని వారు ప్రశంసించారు. కళాశాల ప్రిన్సిపాల్ మన్సూర్ అహ్మద్, చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్లు రమేష్‌రెడ్డి, వి.ఎన్.సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దేవరకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**మద్దికెర, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన మద్దికెరలోని కొత్తపల్లి రోడ్డులో వెలిసిన ఈదుల సుంకులమ్మ అమ్మవారి దేవర మహోత్సవానికి మద్దికెర సర్పంచ్ బండారు సుహాసిని, పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, వైసీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్, ఎస్ఈసీ సభ్యులు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, కృష్ణగిరి ఎంపీపీ డాక్టర్ వెంకటరామిరెడ్డి మంగళవారంనాడు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ అనితయాదవ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అమ్మవారి భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

